కథ

# ప్రార్థన

• మధురాంతకం నరేంద్ర

"హలో మెర్సీ! హౌ ఆర్యూ మెర్సీ!" తడారిపోయిన పెదవుల్ని నాలుకతో తడుపుకుంటూ, గుండెలు యెగసిపడుతూండగా ప్రకాష్ పలకరించాడు.

పూలబొమ్మల నైటీలో చిన్న పూలపొదలా కనబడుతున్న మెర్సీ, యినపకమ్ముల తలుపులు తెరిచాక, వుదాసీనంగా లోపలికెళ్ళిపోయింది. చేతుల్లోని బైబిల్‌ను మరింత గట్టిగా పట్టుకుంటూ "మెర్సీ... మెర్సీ... ప్రేయరు... ప్రేయరు..." అని పలవరించాడు ప్రకాష్.

హాల్లోపలికెళ్ళడానికి మెర్సీ తొలగించిన పరదా కవతలినుంచీ యెండి వడలిపోయిన పొద్దుతిరుగుడు పువ్వులా కనబడుతున్న స్త్రీ తలవొకటి బయటికి తొంగి చూసి "మెర్సీతో నీకేంపని?" అని కసిరింది.

"గుడ్ మార్నింగ్... గుడాఫ్టర్‌నూన్... నోనో... కాదు కాదు... గుడీవనింగ్ ఆంటీ... అంకుల్ ప్రేయరుకు రమ్మంటే..." అంటూ ప్రకాష్ మరోసారి బెంబేలు పడ్డాడు.

చివాలున హాల్లోంచీ వరండాలోకొచ్చిన వ్యక్తి, "నువ్వా ప్రకాష్! సరిగ్గా రావుకాలం పోయినాకే వచ్చినావు... దటీజ్ రైట్..." అన్నాడు. కాల్చిన తరువాత పొత్తుల్లో అమర్చిన మొక్కజొన్నకంకిలా తెల్లటి పాంటూ షర్టుల్లోంచీ అతడి ఆకారం పితుక్కొస్తోంది. అతడి చొక్కానూ, పాంటూనూ ముడిబెడుతున్న నల్లటి బెల్టు పాతదై ముడతలు తేరివుంది.

హాలుముందు వేలాడుతున్న పరదాపైన యెరుపు రంగు శిలువ బొమ్మ మెరుస్తోంది. యిరుకైన చిన్న వరండాలో పురావస్తువులా కనబడుతున్న పాతకాలపు నగిషీల కొయ్యకుర్చీ వొకటి కొలువు తీరివుంది. దానికెదురుగా మరింత పాతదైన చెక్కబెంచీ వొకటి దిగాలుగా గోడకానుకుని వుంది. హాలుద్వారానికి పక్కగా తగిలించిన చెక్కపైన "సీహెచ్ దానియేల్... సీనియర్ అసిస్టెంటు... సబ్‌ట్రెజరీ" అన్న అక్షరాలు స్పష్టాస్పష్టంగా కనబడుతున్నాయి. చేతిలోని ప్లాస్టిక్ సంచిని ముందుకు చాపుతూ "ఫ్రూట్స్ తెమ్మన్నారు గదా అంకుల్!" అన్నాడు ప్రకాష్.

దానియేలు నగిషీల కుర్చీలో కూర్చున్నాక సంచికేసి ముఖం చిట్లించుకుని చూస్తూ "వసంతా! యీ ఫ్రూట్స్ తీసుకెళ్ళి ట్రేలో సర్దు" అని కేకేశాడు. పరదాకవతలి నుంచీ చేయి చాపిన భార్యతో "యీ పాతకవర్ను చూసి యింకేదో అనుకొని డస్ట్‌బిన్‌లో పారేసేవు! యివి ఫ్రూట్స్..." అని హెచ్చరించాడు.

ప్రకాష్ ముఖం ముడుచుకుని "యినకీధి నుంచీ తెచ్చినానంకుల్!" అన్నాడు.


యింటిబయట యిటీవలే యిరవై తొమ్మిదోసారి తారు పూసుకున్న రోడ్డు నల్లతివాచీలా మెరుస్తోంది. రోడ్డు మధ్యలోని సిమెంటు డివైడర్లు ముద్దాయిల్లా నిలబడి వున్నాయి. వాటి మధ్యలో నిల్చున్న కరెంటు స్థంభాలు యెందుకో నివ్వెరపోతున్నాయి.

రోడ్డు కవతల దాక్కున్న మురికికాలువగట్టుపైన యెండిన గవర్నమెంటు ముళ్ళ చెట్లకొమ్మలు ప్రశ్నార్థకపు గుర్తుల్లా ఉంగలు చుట్టుకుపోయి వున్నాయి. కాలువ కటువైపున, పగుళ్లు బారిన పిట్టగోడకవతల, ముండ్లచెట్లు గాలి వీచినప్పుడల్లా యిబ్బందిపడుతూ తలలూపుతున్నాయి. వాటివెనక కొత్తరూపం ధరించిన పడమర రైల్వేస్టేషను షెడ్లు యిటీవలే మొలిచిన నీలిరంగు పుట్టగొడుగుల్లా నిగనిగలాడుతున్నాయి. స్టేషను కవతల, యేపుగా పెరిగిన చింతచెట్ల వెనక, శేషాద్రికొండలు దగ్గరికొచ్చి నిల్చున్నట్టుగా భ్రమింపజేస్తున్నాయి.

"మమ్మీకి ఆయాసమెక్కువయ్యింది. డాక్టర్ను రమ్మని ఫోను చెయ్యండి" లోపలి నుంచీ వసంతమ్మ పురమాయించింది.

వాళ్ళింకా వచ్చి మాట్లాడలేదా?" అని అడిగాడు ప్రకాష్.

"యీపొద్దు సాయంత్రందాకా టయమిచ్చినాను. రాకపోతే దాంతో వాళ్ళకూ మాకూ కట్టే! నా ముందా వాళ్ళు తోక తిప్పేది?" దానియేలు హుంకరిస్తూ తన మీసంపైన చేయివేశాడు. "రిచర్డ్స్... అదే... నవీన్‌వాళ్ళ డాడీ..వాళ్ళ తాత గాజుల బలిజోడు..సేల్సుటాక్సు డిపార్టుమెంటులో వుద్యోగం. కానీ యేలాభం? గాజుల బేరం భోజనానికి సరిపొయ్యిందంటారు జూడు, అదీ వ్యవహారం. పుస్తికాయంత బలిజోడు వూరినంతా చెరిచేస్తాడంట గదా! అయితే నవీన్‌దంతా వాళ్ళమ్మ పోలిక... ఆమెది ఆంగ్లో ఇండియన్ బ్రీడు. యెప్పుడో నాలుగైదుతరాలకు ముందు వాళ్ళ ఆడామె యింగ్లాండునించీ వచ్చిన తెల్లదొరను పెండ్లాడింది. యింగ్లాండు దొరలంటే యెట్లాం



టోళ్ళు? రూలంటే రూలు... వాళ్ళుగాబట్టి మన గాంధీతాతను ఆ మాదిరి కండ్లకద్దుకోని జూసినారు. అదే మనోళ్ళయివుంటే, రెండే రెండు దినాల్లో కథ ముగించేసుందురు..."

ప్రకాష్ "పాస్టర్... పాస్టర్..." అని యేదో చెప్పబోయాడు.

"మన పాస్టరంటే రిచర్డ్స్‌కుగూడా భయమే! పాస్టర్‌వాళ్ళ తాత ముసల్మాను. పెండ్లాంకోసరమని కన్వర్టయినాడంటలే ఆయన. యిప్పుడు గూడా మన పాస్టరు పాస్టరు కోపమొచ్చినప్పుడు పీర్లగుండం తొక్కేటోడి మాదిరిగా పేట్రేగిపోతాడు..." దానియేలు కొనసాగించాడు.

టీ గ్లాసుతో మెర్సీ వరండాలోకి రాగానే ప్రకాష్ నోరుతెరిచి యెబ్బెట్టుగా నవ్వబోయాడు.

"చెప్పిన టయానికి ప్రేయరుకొచ్చింది ప్రకాషొక్కడే మెర్సీ! ఆ మాదిరిగా వుండకపోతే సెంటరింగ్ పనులు జరగవు" అన్నాడు దానియేలు. ప్రకాష్ వులిక్కిపడి చూపులు మరల్చాడు.

"ప్రకాష్ వాళ్ళ డాడీ గురించి తెల్సునా

"ఆ యెర్రమందు యింకొంచెం తాగించు. తగ్గిపోతింది" అంటూ దానియేలు విసుక్కున్నాడు. "ముఖ్యమైన పనులొచ్చినప్పుడే మా మదరిన్లాకు ఆయాసం పెరిగితింది" అని గొణిగాడు. తరువాత ప్రకాష్‌ను కూచోమన్నట్టుగా సైగచేసి "వసంతా! ప్రకాష్‌కు టీ యీయవా?" అని అడిగాడు.

చెక్కబెంచీపైన వొదుగుళ్ళు పోతూ కూర్చున్నాక "వద్దంకులే! తాగేసొచ్చినాను" అన్నాడు ప్రకాష్.

మాసిన దువ్వెనతో తలనే మళ్లీ దువ్వుకుంటూ "ఆంటీ కసిరిందని భయపడతా వుండావా?" అంటూ దానియేలు నవ్వేశాడు. తరువాత స్వరం తగ్గించి "మీ ఆంటీవాళ్ళ గ్రాండ్ ఫాదర్ బేరిశెట్టి... బేరిశెట్లంటే యెంత పిసినార్లో చెప్పాల్సిన పన్లేదు. మాకు పెండ్లయ్యి ముప్పయ్యేండ్లవతా వుంది. అయినా ఆ బుద్ధి మారలేదు" అన్నాడు.

హాల్లోకి బితుకు బితుకుమని చూస్తూ "ప్రేయరు యెన్ని గంటలకంకుల్? నవీన్

నీకు?/ వుప్పరపల్లె సెంటరింగ్ జాన్సన్ అంటే యిండ్లు గట్టుకునే వాళ్ళకంతా తెలిసే వుంటుంది. అసలు సెంటరింగ్ పనంటే తెల్సునా నీకు? యిల్లు కట్టాలంటే ముందుగా సిమెంటు పిల్లర్లేస్తారు. వాటిపైన స్లాబేసేదానికి ముందు రేకులతో రూఫ్ కడతారు. దానిపైన కాంక్రీటు పోస్తారు. అది అంత సులభంగా జరిగే పనిగాదు. కొయ్యలతో సపోర్టులు కట్టుకొని, వాటిపైన రేకుల్ని కుదిమట్టంగా పేర్చి, అవి కదలకుండా చీలలు దిగ్గొట్టాల. అంతస్థులు అంతస్థులుగా యిల్లు యెంత పైకెగబడినా ముందుగా జరగాల్సింది సెంటరింగుపనే! అంటే యేంది? అయిదో అంతస్థులోనో, ఆరో అంతస్థులోనో, చిన్న కొయ్య సపోర్టుపైన కాలు పెట్టుకోని, అంతర్మధ్యంలో నిలబడుకోనీ, రేకుల్ని కొట్టాల... గాల్లో నిలబడి పనిజేసినట్లే... అంత యెత్తులో నిలబడుకోని పనులు చేసేవాళ్ళను కింద నించీ చూస్తేనే మనకు కండ్లు తిరిగింది. ఆ పనిలో ప్రకాష్ వాళ్ళ డాడీ అంత యెత్తిన చెయ్యేట్లయినాడని డౌట్టా నీకు? వుప్పరపల్లెకు ముందుగా వచ్చి చేరినోళ్ళు వడ్డోళ్ళంట! వడ్డోళ్ళంటే యెవరు? మెట్లుమెట్లుగా బావులు తవ్వేవాళ్ళు! యెంత లోతైన బాయి అయినా లెక్కజెయ్యకుండా గట్టుపారలు పట్టుకోని, వుడుముల మాదిరిగా పాకేటోళ్ళు. అనుమానమేమీ పన్లేదు. జాన్సన్‌లో వుండేది వడ్డోళ్ళ రక్తమే! కాకపోతే కూలీదుడ్లు వసూలుజేసే దాన్లో ఆ మాదిరి పేరొచ్చివుండదు. వొడ్డిపీకుడూ, ముడ్డి పీకుడూ, వొకటే అంటారందుకే...!"

టీ చప్పరిస్తున్న ప్రకాష్ పొల మారడంతో కింద మీదులైపోయాడు.

"మెర్సీ! వచ్చి డ్రస్ చేసుకో! గ్రాండ్‌మాకు గూడా టానిక్ తాగించి, డ్రస్ మార్పించు..." యింటి లోపలనుంచీ వసంతమ్మ మాటలు వినురుకొచ్చాయి. ఆ మాటకోసమే యెదురు చూస్తున్నట్టుగా మెర్సీ వెళ్ళిపోయింది.

"యీ ముసిలామెకిప్పుడు కొత్త డ్రస్సులు గావాల్నా జెప్పు? మా యింట్లో అంతా విడ్డూరం!" డానియేలు విస్తుపోయాడు.

మాసిన చొక్కా పాంటుల్లో వత్తి ఆరిపోయిన కొవ్వొత్తిలా కనబడుతున్న మనిషొకడు హవాయి చెప్పుల్ని గడపకవతల వదలి పెట్టాక, వరండాలోకి అడుగుపెట్టాడు.

"రండి బ్రదర్ ఫిలిప్..." అంటూ డానియేలు కుర్చీలోంచీ కదలకుండా ఆహ్వానించాడు.


కాల్చిన వంకాయలాగున్న తన ముఖాన్ని మాసిన రుమాలుతో తుడుచుకుంటూ చెక్క బెంచీపైన కూర్చున్నాడు బ్రదర్ ఫిలిప్.

"ప్రకాష్! యింట్లోకి పోయి బ్రదర్‌కు స్నాక్సూ, బిస్కట్లూ తెమ్మని ఆంటీకి చెప్పు" అన్నాడు డానియేలు.

ప్రకాష్ పైకి లేచి, అంతలో యెవరో పట్టుకున్నట్టుగా అలాగే నిలబడిపోయాడు.

డానియేలు అతణ్ణి వురిమిచూసి "పో, పర్వాలేదులే! నేను చెప్పినానని చెప్పు" అని గదమాయించాడు. ప్రకాష్ బెదురుతూనే హాల్లోకి అడుగేశాడు.

"ప్రకాష్‌ను తెలుసుగదా బ్రదర్! మా మెర్సీకి కొలీగ్. కాంట్రాక్టు లెక్చరరుగా వుండాడు. వాళ్ళనాయిన సెంటరింగ్ పనిచేస్తాడు. వొకప్పుడు వొడ్డోళ్లు. మా తాత మణేగారుగా వుండేటప్పుడు యీ వొడ్డేళ్ళే తలారులుగా పనిజేసేటోళ్ళు. మావోళ్ళు మా వూరికి మణేగార్లని తెలుసునా నీకు? పెద్దరెడ్లంటే యిప్పుడుగూడా ఆ పక్కన హడల్! యింటికెంతటోడొచ్చినా ఆయన ముందర నిలబడుకోని మా ఫ్లాడాల్సిందే! యిప్పటికీ మా కజిన్లు పెండ్లి కూతుర్లను రెడ్ల కుటుంబాలనించే తెచ్చుకుంటారు. మేము కడగొట్టోళ్ళ మాదిరిగా దుడ్డుకోసరం మతం మార్చుకున్నోళ్లంగాదు. మాకు నిజంగా ప్రభువుపైన నమ్మకం కుదిరినాకే కన్వర్టయినాము. నేను యిరవై మూడుకంతా లవ్ జేసినాన్లే! మా నాయిన అడ్డంపడి ఆగడం జేసినాడు. నేనేమైనా తక్కువ తిన్నోడ్నా? మన రెడ్ల దర్బారెక్కడ పోతింది?" ప్రకాష్ పండ్లూ బిస్కట్లూ వున్న తట్ట తీసుకొచ్చి టీపాయ్‌పైన పెట్టేవరకూ డానియేలు మాట్లాడు



గేరు మార్చిన వాహనంలా ప్రకాష్ వరండాలోకి విసురుకొచ్చాడు. "యెక్కడినించీ తెచ్చినారీ పండ్లు? భలే తియ్యగా వుండాయి" అన్నాడు నాలుగో పండును నెమ్మదిగా తినడానికి ప్రయత్నిస్తూన్న బ్రదర్ ఫిలిప్. అరటిపండ్ల తట్టతో బాటూ టీపాయ్‌ని దూరంగా లాగుతూ "సున్నపీధిలో ఖాదర్‌పాచ్చా హోల్‌సేల్ షాపునించీ" అన్నాడు ప్రకాష్.

తూనే వున్నాడు.

బ్రదర్ ఫిలిప్ ఆబగా వో అరటి పండును తినేశాక, మరో పండును లాక్కున్నాడు.

డానియేలు ప్రకాష్‌కేసి వురిమిచూశాడు. తరువాత పైకి లేచి హాల్లోకి నడుస్తూ "ప్రకాష్! యింట్లోకి రా వొకసారి" అని పిలిచాడు.

చిన్న కిటికీ మాత్రమే వున్న హాల్లో వస్తువులనంతా చీకటి కమ్మేసింది. కిటికీ కిందున్న మంచంపైన ముసలావిడ శరీరమొకటి పెద్దగా శబ్దమొచ్చేలా శ్వాసిస్తోంది. వంటగది లోపల గిన్నెలేవో శబ్దం చేస్తున్నాయి. పడక గది లోంచీ ఆడగొంతుకలు వినవస్తున్నాయి.

డానియేల్ ప్రకాష్ చేయి పట్టుకుని దగ్గరికి లాక్కుని "వొకసారిగా పండ్లన్నీ తెచ్చి వాని ముందరెందుకు పెట్టినావు? అసలే వానిది మాలపెగ్గి... అది వుబకేసినాపోదు. గెస్టులు రాకముందే వాడు పండ్లన్నీ ముగించేస్తాడు" అని గద్దించాడు.

"సారీ అంకుల్... కానీ... ఆంటీనే..." ప్రకాష్ గొంతు జీరబోయింది.

"తక్కువగా పంపితే నన్ను పిసినారని తిట్టాలనా?" డానియేలు భార్య వంటగది లోంచీ ప్రశ్నించింది.

డానియేలు రెండు నిమిషాలసేపు యేమీ మాట్లాడలేదు. తర్వాత పెద్దగా నిట్టూర్చి "సరే! అందురూ బయటికి రాండి... ఆ టీపాయ్‌ను గోడపక్కకు తోసి వరండలో ప్రేయరుకు రెడీచెయ్యి ప్రకాష్" అన్నాడు.

గేరు మార్చిన వాహనంలా ప్రకాష్ వరండాలోకి విసురుకొచ్చాడు. "యెక్కడినించీ తెచ్చినారీ పండ్లు? భలే తియ్యగా వుండాయి" అన్నాడు నాలుగో పండును నెమ్మదిగా తినడానికి ప్రయత్నిస్తూన్న బ్రదర్ ఫిలిప్.

అరటిపండ్ల తట్టతో బాటూ టీపాయ్‌ని దూరంగా లాగుతూ "సున్నపీధిలో ఖాదర్‌పాచ్చా హోల్‌సేల్ షాపునించీ" అన్నాడు ప్రకాష్.

"వాడు దామల్‌చెరువు దూదేకుల సాయిబు" తన కుర్చీలోకొచ్చి కూచుంటూ డానియేలు కోపంగా మండిపడ్డాడు. ఆ వూర్లో మండీల యాపారంలో దివాలా తీసేసి, యీ తావు జేరినాడు. గీసి గీసీ బేరమాడినా పైసా తగ్గించడు. షేక్‌లయితే కలిగితే ఖాదర్సాబూ, లేకపోతే పకీరుసాయిబూ అని జమాయిస్తారు. పింజారీ పీకుడంటే యేందో దూదేకులోల్లని జూస్తే తెలిస్తింది..."

ఆర్గండి చీర గరగరలాడుతుండగా వరండాలోకొచ్చిన వసంతమ్మ పెద్ద దుప్పటిని నేలపైన పరుస్తూ "మా మమ్మీకి ఆయాసం యెక్కువైంది బ్రదర్! అయినా ప్రేయరుకు రావాలని ప్రయత్నం జేసింది. కుదర్లేదు" అంది.

"యీమె రోసీ బ్రదర్! నా పెద్దకూతురు" అంటూ డానియేలు భార్య మాటల్ని పట్టించుకోకుండా వరండాలోకొస్తున్న అమ్మాయిలను పరిచయం చేయసాగాడు. "యీమె హజ్బెండు కువాయిట్‌లో ఆడిటర్‌గా వుండాడు. మా సనిన్లా వాళ్ళ తాత ఆచారి. అంటే కంసాలోళ్ళు. ఆయన వాళ్ళ వూర్లో కర్ణందగ్గిర అసిస్టెంటుగా పనిజేసినాడు. ఆయనకు కర్ణమోళ్ళ తెలివంతా వచ్చేసింది. వూరుమింద వూరుబడినా కర్ణంమింద కానుపడదు గదా! మా అల్లుడు మరదళ్లకోసరమని గూడా అయిదు నయాపైసలు ఖర్చు జెయ్యడు. పైగా నా దగ్గిర్నించే వూడబెరుక్కోవాలని చూస్తాడు. తల్లి పుస్తెల బంగారమైనా కంసాలోడు దొంగిలించకుండా వుండడని చెప్తారు గదా! అదీ సంగతి".

వొళ్ళంతా కువాయిట్ బంగారు నగలతో కదిలినప్పుడల్లా గచ్చుపొదలా శబ్దం చేస్తున్న రోసీ ముఖం ముడుచుకుంది.



"యిది నా రెండో కూతురు మెర్సీ! యిప్పుడు జరగతావుండేది దీని పెండ్లిమాటలే!" డానియేలు చెప్పుకుపోసాగాడు. "పీ.యం.ఆర్. డిగ్రీ కాలేజీలో కాంటాక్టు లెక్చరరుగా వుండాది. యీ చిన్న బిడ్డ నా మూడో కూతురు. హేమ. మా అమ్మ పేరే పెట్టుకున్నాను. మా అమ్మావాళ్ళ తాత బాపనోడంటలే! దీనికి మా అమ్మ బాపన తెలివంతా దిగేసింది. యిప్పుడు అగ్రికల్చరల్ కాలేజీలో చేరతానని కుర్చోనుంది. నేనే వొప్పుకోలేదు. బాపన సేద్యం బత్తానికిచేటు, కాపుల సేద్యం కాసులకి చేటు అని పెద్దోళ్ళు అంటారు".

పందిరికెగబాకుతున్న బీరతీగలా సన్నగా పొడుగ్గా వున్న అమ్మాయి వేలాడుతున్న దుప్పట్టాను పైకి లాక్కుంది.

యింటి బయట, డబుల్‌రోడ్డు మధ్యలో, యినప స్థంభాలపైన, విద్యుద్దీపాలబుడ్లు కనకాంబరపు రంగులో వెలిగాయి. చలికాలపు చీకట్లో శేషాద్రికొండలు ముడుచుకుపోతున్నాయి.

వరండా కవతలినుంచీ బూట్ల సవ్వడితో బాటూ కాలింగ్‌బెల్ గూడా మోగింది. తరువాత యిప్పుడిప్పుడే మాగుతున్న బొప్పాయకాయలాంటి యువకుడి మొగమొకటి తొంగిచూసింది.

"రా రమణా! కాదు కాదు. రాబర్ట్! రారా! నీ కోసరమనే ప్రేయరింకా ప్రారంభం చెయ్యలేదు" వసంతమ్మ ముఖం పెద్దగా విప్పారింది.

"సారీ ఆంటీ! దార్లో పాత కస్టమరొకడు పట్టుకున్నాడు. లేటయిపొయ్యింది" టీ షర్టును పాంటులోపల దోపుకుని పెంగ్విన్ పక్షిలా నడుస్తూ ముందుకొచ్చాడు రాబర్ట్. గాటయిన అత్తరువాసన గుప్పుమంటూ తరలివచ్చింది.

"మెర్సీ! రాబర్ట్‌కు టీ తీసుకురాపో!" వసంతమ్మ మందలిస్తున్నట్టుగా కూతుర్ని ముందుకు తోసింది.

రాబర్ట్ కుర్చీలో కూచున్న డానియేలుకేసి కళ్ళార్పకుండా వురిమిచూశాడు. తరువాత బట్టలు నలిగిపోతాయేమోనని బయపడుతూ చెక్కబెంచీపైన నాజూకుగా కూర్చున్నాడు.

"రాబర్ట్‌ను తెలుసుగదా బ్రదర్!" వసంతమ్మ చెక్కబెంచీపైన సర్దుకుంటున్న రాబర్ట్‌ను బ్రదర్ ఫిలిప్‌కు పరిచయం చేసింది. "మా కజిన్ మేరీసులోచనకు స్వయంగా మరిది. వాళ్ళ డాడీ యిన్‌కంటాక్సులో పనిచేసి రిటయిరయినారు. వాళ్ళ మమ్మీ హెడ్‌మిస్ట్రెస్‌గా చేసింది. వీళ్ళ అన్న హైద్రాబాదులో మీ మాదిరే ఫుల్‌టైం సేవకుడిగా వుండాడు".

"వీళ్ళు యీ మధ్యనే కంప్లీట్‌గా కన్వర్షన్ తీసుకున్నారు బ్రదర్! పెంతకోస్తు చర్చికి పోతార్లే! అందుకే నువ్వు చూసుండవు" డానియేలు నవ్వుతూ అడ్డు తగిలాడు. "అందుకే నా భార్య పాత పేర్లతోనే తనకలాడతా వుంది. ఆమెకు వాళ్ళ పక్కనుండే బంధువులంటే భలే ప్రాణం! అందులో యీ యిన్‌కంటాక్సు అంకులంటే చెప్పాల్సిన పనే లేదు. ఆయనది యీవూరుగాదు. కర్ణాటకనించే వచ్చినాడు.

తొగట. అంటే అదోరకం సాలోళ్ళు... సాలెవాళ్ళంటే దుడ్డును చేర్చి పెట్టేదాంట్లో ముందూ, సెలవుజేసేందాట్లో యెనకా వుండే వాళ్ళు అని అర్థం. కానీ యీ రాబర్ట్ మాత్రం ముందూ యెనకా జూడకుండా ఖర్చు చేస్తాడు. సాలోనికో కోతిపిల్ల అంటారు గదా, ఆ మాదిరి".

"రాబర్ట్‌ను యింకా చిన్నపిల్లోడనుకుంటా వుండారా మీరు! యీ మధ్యనే చీఫ్ ఫార్మసిస్టుగా ప్రమోషనొచ్చింది తెల్సునా?" అంటూ వసంతమ్మ భర్తను మందలించింది.

మెర్సీ తీసుకొచ్చిన టీ గ్లాసు నందుకుంటూ "మా గ్రాండ్ మదర్ మిమ్మల్ని కలవరిస్తావుందాంటీ!" అన్నాడు రాబర్ట్.

బ్రదర్ ఫిలిప్ ట్రేలో మిగిలిన అరటిపండ్లకేసి దోరగా చూస్తూ "యింక ప్రేయరు ఆరం

"యిది నా రెండో కూతురు మెర్సీ! యిప్పుడు జరగతావుండేది దీని పెండ్లి మాటలే!" డానియేలు చెప్పుకుపోసాగాడు. "పీ.యం.ఆర్. డిగ్రీ కాలేజీలో కాంటాక్టు లెక్చ రరు గా వుండాది. యీ చిన్న బిడ్డ నా మూడో కూతురు. హేమ. మా అమ్మ పేరే పెట్టుకున్నాను. మా అమ్మావాళ్ళ తాత బాపనోడంటలే! దీనికి మా అమ్మబాపన తెలివంతా దిగేసింది.

భిద్దామా?" అని అడిగాడు.

"యింకా డేవిడ్ రాలేదు డాడీ!" రోసీ గొణిగింది.

"ప్చ్... వాళ్ళు భక్తసింగు చర్చికి పొయ్యేటోళ్ళు.. అందుకే కావాలని మన ప్రేయరుకు రాలేదేమో! అన్నాడు డానియేలు. తర్వాత బ్రదర్ ఫిలిప్‌తో "డేవిడ్ అంటే ప్రభుదాసు రెండో కొడుకు బ్రదర్! చెన్నైయిలో కంప్యూటర్ యింజనీరు. యిప్పుడు స్లంపుగదా! అయినా వాని గీర మాత్రం తగ్గలేదు. వాళ్ళ తాత మాదిగోడు. వాళ్ళవ్వ గొల్లామె. వీనికి గొల్లోళ్ళ పిచ్చీ, మాదిగోళ్ళ పెగ్గే, రెండూ వచ్చినాయి" అన్నాడు.

హాల్లో వస్తువేదో పడిన శబ్దం వినిపించింది. వసంతమ్మ వులిక్కిపడి పైకి లేచి హాల్లోకి పరిగెత్తింది. "మమ్మీ! మమ్మీ! ...యిప్పుడెందుకు లేచినావు?" ఆమె గొంతులో విసుగుతోబాటూ కంగారుగూడా స్పష్టంగా ధ్వనిస్తోంది.

"యీ ముసిలామె మమ్మల్ని గుట్టుగా వుండనీదు" అని సణుగుతూ డానియేలు హాల్లోకి నడచాడు. అమ్మాయిలు ముగ్గురూ "గ్రాండ్‌మా... గ్రానీ..." అరుస్తూ లోపలికి పరిగెత్తారు. బ్రదర్ ఫిలిప్‌తో బాటూ ప్రకాష్ గూడా పైకి లేచి, గడపదగ్గర నిలబడి హాల్లోకి తొంగిచూశాడు.

కిందపడిన ముసలావిడను అమ్మాయిలు ముగ్గురూ పైకెత్తి మంచంపైన పడుకోబెడుతున్నారు. ముసలావిడ యెక్కువైన యెగశ్వాసతో యెగసి యెగసీపడుతోంది. రోసీ పక్కగదిలోంచీ టేబులుఫాను తీసుకొచ్చి మంచంపక్కన పెడుతోంది. వసంతమ్మ తల్లి తలను వొడిలో పెట్టుకుని "మమ్మీ.. మమ్మీ.. యేమయ్యింది?" అంటూ యేడవబోయింది.

రాబర్ట్ ముసలావిడ చేతిని పట్టుకుని, నాడికోసం వెతుకుతూ "ఆస్మాస్ట్రోక్ వచ్చినట్లుండాదంకుల్! వెంటనే డాక్టరు కావాల... యింజెక్షన్లియ్యాల..." అన్నాడు.

"మీ డాక్టరెక్కడుంటాడు రాబర్ట్... ఫోను చెయ్యి..." డానియేలు గొంతు కొద్దిగా వణికింది.

రాబర్ట్ మొబైల్ తీసుకుని, నెంబరు నొక్కుతూ వరండాలోకొచ్చాడు. రెండు మూడుసార్లు ఫోను చెవిదగ్గర పెట్టుకున్నా "ఆదివారంగదా! స్విచాఫ్ చేసినట్లుండాడు. నేనే వెళ్ళి తీసుకొస్తాను" అని చెబుతూ రోడ్డుపైకెళ్ళిపోయాడు. ప్రకాష్ బిక్కుబిక్కుమంటూ మళ్లీ హాల్లోకి తొంగిచూశాడు.

వసంతమ్మ మందుసీసాను తల్లి పెదవులపైకి చేర్చి "తాగు మమ్మీ! కొంచెం తాగు... తగ్గిపోతింది..." అని మొరబెట్టుకుంటోంది.

"మమ్మీ! గ్రాండ్‌మా యేందో చెప్తావుంది చూడు" అంటూ రోసీ ముసలావిడ పెదవుల దగ్గరికి వంగింది. తర్వాత "పాస్టర్... పాస్టర్... మమ్మీ గ్రాండ్‌మా పాస్టర్‌ను అడగతావుంది" అని యేడవబోయింది.

"నవీన్ వాళ్ళ డాడీని యీ పొద్దు యెట్లయినా మనింటికి తొడుక్కోనొస్తానని పాస్టరు చెప్పేసి పొయినాడు. అందుకే మమ్మీ పాస్టర్ని కలవరిస్తా వుంది. మమ్మీకి మెర్సీ అంటే ప్రాణం" అంటూ వసంతమ్మ కూడా బోరుమంది.

డానియేలు వరండా గడపదగ్గరికొచ్చి "యింకా యిక్కడ్నే వుండావా ప్రకాష్! పరిగెత్తు! ఆ పాస్టర్ని యిక్కడుండేటట్టుగా తొడుక్కోనిరాపో!" అని కసిరాడు.

యెవరో తరుముతున్నట్టుగా ప్రకాష్ వరండాలోంచీ రోడ్డుపైకి దూకాడు. యింటి కవతల నిలబెట్టిన సైకిలుస్టాండు తీసి, వొక గెంతుతో దానిసీటుపైకెక్కాడు.

భూమీ, ఆకాశమూ వొకే నల్లటి దుప్పటిని

కప్పుకున్నట్టుగా చుట్టూ యెటు చూసినా చీకటే కనబడుతోంది. దీపాలు వెలుగుతున్న చోట్లలో వెలుతురు మరకలు వ్యాపిస్తున్నాయి. నియాన్ దీపాలకింద తారురోడ్డు చీకటి నదిలా పాకుతోంది. దీపాలు తగిలించుకున్న వాహనాలు నగరపు వొంటెల్లా సాగుతున్నాయి. వెలుతురులో వున్నప్పుడు చీకటీ, చీకట్లో వున్నప్పుడు వెలుతురూ తనను వూరిస్తున్నట్టుగా వడివడిగా పెడల్లేసుకుంటూ పడమర చర్చి ప్రహరీ దాటి, యింగ్లీషువాళ్ళ కాలంనాటి పాత పెంకుటింటి ముందుకొచ్చాడు ప్రకాష్. మీటనొక్కిన తరువాత యింటి లోంచీ గంట మోగిన శబ్దం వినిపించకపోవడంతో మళ్లీ గట్టిగా నొక్కాడు.

తలుపులు తెరిచిన స్త్రీ విసుగ్గా చూసింది.

నైటీ తొడుక్కున్న డ్రమ్ములాగున్న గృహిణిని కళ్ళు మిటకరించి చూస్తూ "పాస్టరు" అన్నాడు ప్రకాష్.

"లేదు" అందామె ముక్తసరిగా.

"యెక్కడ? యెక్కడుంటాడు?" ప్రకాష్ పెద్దగా అరిచాడు. తెలియదన్నట్టుగా ఆమె పెదవి విరిచింది.

"డానియేల్ వాళ్ళ మదరిన్లా..." అంటూ వివరించబోయాడు ప్రకాష్.

"పోయిందా? యెప్పుడు?" ఆవిడ నిరాసక్తంగా అడిగింది.

ప్రకాష్ వులిక్కిపడి "పోలేదు... కలవరిస్తావుంది... పాస్టర్ను..." అన్నాడు.

ఆవిడ పెద్దగా మూలిగింది.

"ముసలామె... ఆస్మాస్ట్రోక్... పాస్టర్ని బిన్నాగా తొడుక్కొనిరమ్మన్నారు..." ప్రకాష్ అంగలార్చాడు.

"యీస్టు చర్చికి పోవాలన్నాడు... పొయినాడోయేమో...!" ఆమె మాటలు పూర్తిగాకమునుపే తలుపులేసుకుంది.

ప్రకాష్ సైకిలు మళ్లీ పరిగెత్తడం మొదలు పెట్టింది.

రైల్వే అండర్ బ్రిడ్జి కిందనుంచీ రెండుగా చీలి పరిగెడుతున్న రోడ్డును మధ్యలో నిల్చున్న దీపాలు నిర్లిప్తంగా చూస్తున్నాయి. బాలాజీ కాలనీ దగ్గరి కూడలిలో యెరుపూ ఆకుపచ్చరంగు దీపాలు వాహనాలతో కొత్త ఆటేదో ఆడుకుంటున్నాయి. కూడలిని దాటుతూనే వాహనాల వెల్లువ పొంగిపొర్లుతోంది. అలిపిరి రోడ్డులో బస్సుల ధాటికి తట్టుకోలేని ఆటోలు భయంతో హారన్లు చించుకుంటున్నాయి. పాత ఘోషా ఆసుపత్రి యిటీవల వేసుకున్న యోగాధ్యయనశాల వేషానికి అసలు నప్పటం లేదు. తూర్పు చర్చి కొత్తగా వచ్చిన మార్పులకు తట్టుకోలేక మూర్ఛపడినట్టుగా కనబడుతోంది. చర్చి ప్రాకారంలోపల, పాస్టర్ యింటిముందు, గుడ్డిదీపమొకటి చీకటితో చేతులు కలుపుతోంది.

కాలింగ్‌బెల్ నొక్కాక ప్రకాష్ యెదురు చూస్తూ గడపదగ్గరే నిల్చున్నాడు.

యెంతకూ కదలని తలుపులకేసి అనుమానంగా చూస్తూ ముందుకెళ్ళాడు.

గొళ్ళానికి తగిలించిన పాత తాళమొకటి వెక్కిరిస్తున్నట్టుగా కనిపించింది.

ప్రకాష్ సైకిలు నీరసంగా రోడ్డుపైకొచ్చింది.

వచ్చినప్పుడు ముందుకు సాగిన రోడ్డు, తిరిగి ప్రయాణంలో వెనక్కు సాగుతున్నట్టుగా అనిపించడంతో ప్రకాష్ కంగారుపడిపోయాడు. జేబులోని సెల్‌ఫోను జీరంగిలా కదులుతూ గోల చేయగానే అతడి చేతుల్లోని సైకిలు హేండలు తూలింది. రోడ్డుకో చివరికొచ్చాక,

వెనకనుంచీ యెవరో నెట్టడంతో ప్రకాష్ పక్కకు వొరిగి పడ్డాడు. అతడిపైన సైకిలు దబ్బున పడింది. చేతిలోని సెల్‌ఫోను దూరంగా విసురుకుపోయింది. రోడ్డుపైన పరిగెడుతున్న ఆటో తిరిగి చూడకుండా పారిపోయింది. కూడలిలో నిల్చున్న పోలీసు తాపీగా వచ్చి "కాల్ వచ్చినప్పుడు రోడ్డు దిగి మాట్లాడాలని తెలియదా?



కుడికాలును నేలపైన మోపి, సెల్‌ఫోను చేతికందుకున్నాడు ప్రకాష్.

"మన జయరాజుగాడు సెంటరింగ్ రేకు లిప్పుతా పడిపోయినాడ్రా? బలంగా దెబ్బలు తగిల్నాయి... రుయ్యాసుపత్రిలో వుండాం!.." అవతలి గొంతు కంగారుతో వణుకుతోంది.

"అయితే నన్నేం చెయ్యమంటావు నాయినా?" ప్రకాష్ విసుక్కున్నాడు.

"పోలీసోళ్ళు కేసు పెడతామని బెదిరిస్తావుండారు. నువ్వొచ్చి వాళ్ళతో మాట్లాడతావని..."

వెనకనుంచీ యెవరో నెట్టడంతో ప్రకాష్ పక్కకు వొరిగి పడ్డాడు. అతడిపైన సైకిలు దబ్బున పడింది. చేతిలోని సెల్‌ఫోను దూరంగా విసురుకుపోయింది. రోడ్డుపైన పరిగెడుతున్న ఆటో తిరిగి చూడకుండా పారిపోయింది.

కూడలిలో నిల్చున్న పోలీసు తాపీగా వచ్చి "కాల్ వచ్చినప్పుడు రోడ్డు దిగి మాట్లాడాలని తెలియదా? సైకిలు తొక్కుతూ సెల్‌ఫోను మాట్లాడేదేమైనా ఫాషనా? పాడు సెల్‌ఫోను...!" అని చీదరించుకున్నాడు.

సెల్‌ఫోను తీసి చూసుకుంటూ ప్రకాష్ పైకి లేచాడు. సైకిలును పైకెత్తిన పోలీసు "ఆ కాలికి దెబ్బ తగిలినట్లుందాది. నేరుగా డాక్టరు దగ్గరికిపోయి యేటీయస్ యింజెక్షనెయ్యించుకో... లేకపోతే అర్ధనాకోతి ముక్కాలిణా బెల్లం తిన్నట్లయితాది" అని సలహా యిచ్చాడు.

హేండలు వంగిన సైకిలును బలమంతా వుపయోగించి ముందుకు తోశాడు ప్రకాష్. యెడమకాలి బొటనవేలు జివ్వున మంట పెట్టింది. జేబు రుమాలును బొటనవేలి చుట్టూ చుట్టి ముడివేశాక, మళ్లీ సైకిలును ముందుకు నెట్టాడతను. చక్రాలు తిరగకపోవడంతో సైకిలు కదలకుండా బండలా మొరాయించింది.

ఆటోను కేకేసి "వెస్టికు" అన్నాడు ప్రకాష్. ఆటోడ్రైవరు విరిగిన సైకిలుకేసి అదోలా చూస్తూ "నూరయితింది" అన్నాడు.

"యాభై యిస్తాను" అన్నాడు ప్రకాష్.

"అరవై... సైకిలు సీటుకు తగిలితే వొప్పుకోను..."

సైకిలునెత్తి ఆటో సీటుముందు నిలబెట్టాక, సీటుపైకి లంగించాడు ప్రకాష్. వాహనాల ప్రవాహాన్ని యీదుతున్నట్టుగా ఆటో యిటూ అటూ వూగుతూ పరిగెత్తింది.

పడమర రైల్వేస్టేషను కనిపించగానే ప్రకాష్ బయటకు తల వంచి "అదే... ఆ కాలవ పక్కన... నాలుగో యిల్లు... అదే అదే..." అని కేకలు పెట్టాడు.

ఆటోను ఆపాక డ్రైవరు వెనక్కొచ్చి సైకిలునలాగే కిందికి లాగేశాడు. రోడ్డు పక్కన కుప్పలాపడిన సైకిలుకేసి జాలిగా చూస్తూ డబ్బులకోసం ప్రకాష్ జేబులోకి చేయి పెట్టాడు.

యింటిముందు రాబర్ట్ మోటరుసైకిలు దర్జాగా నిలబడివుంది. హాల్లోపలినుంచీ రకరకాల గొంతుకలు డబ్బాలపైన దొర్లుతున్న రాళ్ళలా శబ్దం చేస్తున్నాయి. కుంటుకుంటూ వరండాలోకొచ్చిన ప్రకాష్‌తో బైబిలు పేజీలు తిప్పుతున్న బ్రదర్ ఫిలిప్ "రాబర్ట్ డాక్టర్ని తొడుక్కొనొచ్చినాడు. డాక్టరు యింజెక్షనిచ్చినాడు" అన్నాడు.

ప్రకాష్ కళ్లు అటూ యిటూ తిప్పాక "పాస్టరు... పాస్టరు..." అని గొణిగాడు.

యింటిముందు ఆగిన ఆటోలోంచీ మిడతలా కిందికి దూకిన యువకుడు "త్వరగా రండి డాక్టరుగారూ! యిదే యిల్లు" అని అరుస్తున్నాడు.

యెర్ర రంగు తోలుసంచీతోబాటూ అతను లోపలికి రాగానే "డేవిడ్‌గూడా డాక్టర్ని తొడుక్కొనొచ్చినాడు డాడీ!" అని రోసీ కేకేస్తోంది.

"పేషంటును గాలి దూరని హాల్లో పెట్టిందెవరు? ఆ పక్క రూంలో కిటికీ వుందా? వుంటే అక్కడికి మంచాన్ని జరపండి..." కొత్త డాక్టరు గట్టిగా కేకలేస్తున్నాడు.

"నో... నో... పేషంటునిప్పుడు కదిలించకండి... యింజెక్షనిచ్చిందిప్పుడే గదా!

(ముగింపు 38వ పేజీలో)

# ప్రార్థన

(18వ పేజీ తరువాయి)

అయిదు నిముషాల్లో రిలీఫొస్తుంది. పేషంటు ను డిస్ట్రబ్ చెయ్యకుండా నిద్ర పోనివ్వండి" ఆ రెండో గొంతు ముందుగా వచ్చిన డాక్టరుద ని తెలిసిపోతోంది. దానియేలు బరువుగా అడుగులేసుకుంటూ వరండాలోకొచ్చి తన నగిషీల కుర్చీలో సోలిపోయాడు.

"యే యింజెక్షనిచ్చారు?" అంటూ కొత్త డాక్టరు మళ్లీ వరండాలోకే వచ్చేశాడు.

"మీ నర్సింగ్ హోం యెక్కడ?" అని పాత డాక్టరు లోపలినుంచీ అడిగాడు.

కుర్చీలో కదలకుండా కూర్చున్న దానియే లుకేసి కోపంగా చూస్తూ "శ్రీరామా థియే టరుకెదురుగా... కీర్తీ మెడికల్స్‌కు పక్కన..." అన్నాడు కొత్త డాక్టరు.

"యెవురూ? ఆ ఆరెంపీ డాక్టరా మీరు?" పాత డాక్టరు గొంతు వెక్కిరించింది. చెక్క బెంచీపైన మిగిలిన ఖాళీ స్థలంకేసి కోపంగా చూస్తూ "డేవిడ్! నా ఫీజు..." అని అరిచాడు కొత్త డాక్టరు.

యింటిముందు కొత్తమోటరు వాహనం ఆగిన సవ్వడి యెవరికీ వినబడలేదు. లోపలి కొచ్చిన యువకుడు "మెర్సీ... అంకుల్..." అంటూ పలకరించాడు.

వులిక్కిపడి తల పైకెత్తిన దానియేలు కళ్ళా ర్పడం సైతం మరిచిపోయి అటే చూస్తూ "మెర్సీ... మెర్సీ... నవీన్... రా...రండి నవీన్..." అని సంభ్రమంలో వుబ్బి తబ్బి బ్బయిపోసాగాడు. యింటిలోపలి నుంచీ బొంగరంలా విసురుకొచ్చిన వసంతమ్మ "యె వురూ! నవీనే...నవీన్...రారా...రండి రండి. నవీన్...మెర్సీ...యెవరొచ్చినారో చూడూ..." అని ఆనందంతో నాట్యం చేయబోయింది.

వరండాలోకి దూసుకొచ్చిన రోసీ "రా నవీ న్! మెర్సీ ఫోనుజేస్తేగానీ రాగూడదనుకున్నా వా? భలేవాడివే నువ్వు!" అంటూ చనువుగా ఆగంతుకుడి చేయిపట్టుకుని హాల్లోకి లాగింది. పొట్టివైన కొత్త ఫేసను దుస్తుల్లో చిప్పలోకి దూరుకుంటూ నడిచే తాబేలులా నవీన్ బిడి యంగా ముందుకు కదిలాడు. దానియేలు పైకి లేచి చేతులూపుకుంటూ హాల్లోకెళ్ళాడు.

"నవీన్ పేరు వినబడగానే గ్రాండ్‌మా కండ్లు తెరిచి చూస్తావుంది చూడండి" హేమ ఆనందంగా అంటోంది.

"చూసినావా నవీన్! యిద్దరు డాక్టర్లొచ్చినా మా మమ్మీ కదల్లేదు.నీ పేరింటానే లేచి కూ ర్చునేసింది" వసంతమ్మ పెద్దగా నవ్వుతోంది.

"పరవాలేదులే! ఆ మంచంపైన్నే కూర్చో నవీన్!" దానియేలు గూడా నవ్వుతున్నాడు.

పెద్ద సూటుకేసులాంటి మందుల సంచీని మోసుకుంటూ బయటికి వచ్చిన పాత డాక్టరు సరసరా రోడ్డుపైకెళ్ళిపోయాడు. అతడివెనకే తలవంచుకుని వచ్చిన రాబర్ట్, నేరుగా మోట రు సైకెలు దగ్గరికెళ్లాడు. "సరే సార్! మిమ్మ ల్ని గూడా మీ హాస్పిటల్లో వదిలిపెడతాను పదండి" అన్నాడు డేవిడ్.

ఆరెంపీ డాక్టరు వరండాలోని వ్యక్తుల నోసారి వురిమిచూశాక బయటికెళ్ళిపోయాడు.

"కాఫీ తీసుకుంటావా నవీన్...?"

"నవీన్‌కు టీ యిష్టం..."

"ఫాన్ యిటు తిప్పనా నవీన్...?"


హాల్లోపల నవీన్ పేరు మళ్ళీ మళ్ళీ విన బడుతోంది. కొయ్యబెంచీ కటుచివర్లో కూర్చు న్న ప్రకాష్ యిటు చివర్లో కూర్చున్న బ్రదర్ ఫిలిప్‌కేసి దీనంగా చూశాడు.

వరండా గోడపైన గడియారం పక్కన రెండు బల్లులు యీగలతో దాగుడుమూతలా డుకుంటున్నాయి. రోడ్డుపైన వాహనాలేవో పరుగు పందెంలో పాల్గొంటున్నాయి. రైలు కూతను వెక్కిరిస్తూ అంబులెన్సొకటి సైరను మోగిస్తోంది.

హాల్లోకొచ్చి తన కుర్చీలో కూర్చున్నాక "యేమి డాక్టర్లో యేమో! అయినా వాళ్లనుగా దు, వాళ్ళను తొడొక్కోనొచ్చినోళ్లను అనాల!" అన్నాడు దానియేలు. తర్వాత పెద్దగా నవ్వేసి "రాబర్ట్ తొడుక్కోనొచ్చినోడికి సాలోళ్ళమాదిరే తెలివి యెక్కువ! డేవిడ్ తొడుక్కోనొచ్చినోడికి గొల్లోళ్ళ మాదిరిగా తెలివి తక్కువ!" అన్నాడు.

ప్రకాష్ "పాస్టర్... పాస్టర్" అని పలవరిం చాడు. బ్రదర్ ఫిలిప్ తల వంచి చూస్తూ" నీ కాలికంత దెబ్బ తగిలిందాడే...!" అని వాకబు చేశాడు.

"ఆటో కొట్టేసిపొయ్యింది... రోడ్డుపక్కన నిలబడుకోని సెల్‌ఫోను మాట్లాడతావుంటే..." అన్నాడు ప్రకాష్ జీరబోతున్న గొంతుతో.



వొళ్ళంతా వంచి మెటికలు విరిగేలా నీలి గాక "సెల్‌ఫోన్‌లో మాట్లాడతావుంటే మాత్రం రోడ్డుపైన వొళ్ళు మరిచిపోయి నిలబడతారా యెవురైనా?" అంటూ నవ్వేశాడు దానియేలు. తర్వాత కళ్ళు చికిలించి "అయినా గాల్లో నిల బడుకోని సెంటరింగ్ జేసే వాళ్లింట్లో పుట్టినో డికి రోడ్డుమీద నిలబడేదిగూడా రాదా? నువ్వేం పద్దోడు?" అన్నాడు.

చేతులు తాకగానే ముడుచుకునే అత్తిపత్తి కొమ్మలా ప్రకాష్ ముఖం కలవరపడిపోయిం ది. రోషంతో అతను బుసలు గొట్టసాగాడు. రెండు మూడు నిమిషాల తర్వాత రొప్పుతూ "యెప్పుడో వడ్డోళ్ళు బావులు తవ్వినారని యిప్పుడు గూడా గాల్లో యేలాడతారా అంకు ల్?" అని ప్రశ్నించాడు.

దానియేలు వెనక్కు వాలి నవ్వబోయాడు.

"ఆ కాలంలో రైతులు బావులు తవ్వించు కున్నాంక వడ్డోళ్ళకు కూలీలు సరిగ్గా యిచ్చేటో ళ్ళు గాదు. వాళ్ళ దగ్గరినుంచీ దుడ్డు వసూలు జేసుకోలేక వడ్డోళ్ళు తనకలాడినారు. రైతులే మో పద్దిపీకుడూ, ముద్దిపీకుడూ అని యెగ తాళి జేసినారు. సాలోళ్ళకు యెంత పనిజేసి నా ఆ పని వగతెగదు. వాళ్ళకు బిడ్డలుగూడా అడ్డమే! అందుకని సాలోనికో కోతిపిల్ల అని గేలి జేసినారు. మాలోళ్ళను వొకరిపైన వొక ర్ని పోటీపెట్టి తరిమి చివరికి వాళ్ళకు పెగ్గె అని తేల్చిపారేసినారు".

"యిదంతా అన్యాయం!ఆ కులంలో పుట్టినంత మాత్రాన ఆ బుద్ధులేరావాలని రూలు లేదు".

వుద్రేకంతో రొప్పుతున్న ప్రకాష్‌కేసి చేయి చాపాక "చూసినావా బ్రదర్! చదువుకున్నందు వల్లే గదా ప్రకాష్‌కింత తెలివొచ్చుండేది!" అంటూ మెచ్చుకోబోయాడు దానియేలు.

"వొకే రకమైన పనులు తరతరాలుగా జేసి నందుకే వాళ్ళల్లో ఆ బుద్ధులట్నే వుండిపోయి నాయంకులా! యిప్పుడట్లా గాదు. బలిజోళ్ళు చెప్పుల షాపులు పెట్టుకోనుండారు. కమ్మోళ్ళు డ్రైక్లీనింగ్ జేస్తావుండారు. బాపనోళ్ళు గుడ్డల మ్మతావుండారు. ఆ పాత మాటల్ని యిప్పు డెవురూ వొప్పుకోరు..." ప్రకాష్ పెదవులు బాధతో వణుకుతున్నాయి.

"అరరే! మన ప్రకాష్‌కు గూడా కోపం వచ్చిందే! కొంచెం శాంతంజేద్దాం! కప్పు కాఫీ తాగితే సరిపోతిందా?" అని నవ్వుతూ డేని యేలు పైకి లేచి హాల్లోకెళ్ళిపోయాడు.

రోషంతో యెగసెగసిపడుతూ ప్రకాష్‌బ్రదర్ ఫిలిప్‌కేసి చూశాడు. బ్రదర్ ఫిలిప్ ముఖం చిట్లించుకుని "యింకైనా ప్రేయరు ఆరంభం చెయ్యరా? యెందుకింతలేటు!" అన్నాడు.

ప్రకాష్ అతడికి దగ్గరగా జరిగి "యీ దాని యేల్‌ను చూడండి బ్రదర్! యింతవరకూ మెర్సీని నవీన్ చేసుకోడేమో అనుకొన్నాడు. ఆయన పెండ్లామేమో రాబర్ట్‌ను రప్పించింది. డేవిడ్‌గూడా వచ్చినాడు... నేను... నేను... యిదేం న్యాయం?" అని మొరబెట్టుకున్నాడు.

బ్రదర్ ఫిలిప్ అతనికేసి చూస్తూ నవ్వబో యాడు. వెంటనే ప్రకాష్ కోపంతో బుసగొట్టి "కమ్మనీచూ, రెడ్డిమడ్డీ అంటారు. వొకసారి యింట్లోకి పొయిచూడు. యెంత మడ్డో!" అన్నాడు. తర్వాత గొంతు తగ్గించి "రాబర్ట్‌కం టే, డేవిడ్‌కంటే యీ నవీన్‌కే చానా ఆస్తుందా ది. పైగా కాపోళ్ల గుట్టు గడప దాటదంటారు! యేదో బయటికి చెప్పుకోలేని గొడవ జరిగిన ట్లుందాది. అందుకే నవీన్ రాగానే దానియేల్ ప్లేటు మార్చేసినాడు" అని వాదించాడు.

"నవీన్ వచ్చేవరకూ ప్రేయరు ఆరంభం జెయ్యగూడదనే మా మదరిన్లాకు ఆస్మాస్ట్రోక్ వచ్చినట్లుందాది. యింక మొదలుపెడదామా బ్రదర్!" అంటూ దానియేలు హాల్లోంచీ వరం డాలోకొస్తూ అడిగాడు.

"హాల్లోనే కార్పెట్ పరిచినాను. మమ్మీగూ డా యిక్కడ్నే వుంది. మీరు గూడా లోపలికే రండి బ్రదర్! యిక్కడ్నే ప్రేయరు జేద్దాం...!" అంటూ వసంతమ్మ ఆహ్వానించింది.

బ్రదర్ ఫిలిప్ సరసరా హాల్లోపలికెళ్ళి, అప్పటికే మోకాళ్ళపైన కూర్చున్న వ్యక్తుల మధ్యలో తానూ మోకాళ్ళపైన కూర్చుని, బైబి లు తెరచి "అన్య జనులలో అధికారులని యెంచబడినవారు వారిమీద ప్రభుత్వము చేయుదురు; వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురని మీకు తెలియును. మీలో అలాగుండకూడదు..." అంటూ కని పించిన అక్షరాల్ని చదువుకుపోసాగాడు. ●